అర్హులందరికీ ఆరోగ్య శ్రీ

కమ్మదనం గ్రామంలో ప్రభుత్వ దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కమ్మదనంలో ప్రభుత్వ దవాఖాన ప్రారంభం

షాద్‌నగర్, జనవరి31: అర్హులందరికీ ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింపచేసి కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ దవాఖాన, తంతి తపాల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేసిందని, సుమారు రూ. 10 లక్షల విలువ చేసే వైద్యాన్ని అన్ని ప్రైవేట్ దవాఖానల్లో పొందే అవకాశం ఉందని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహితం ఆరోగ్య శ్రీ పై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు. పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సమాజంలో సామాజిక సేవా కార్యాక్రమాలు చేయాలనే ఉద్దేశంతో కృష్ణ అనే దాత సర్కారు దవాఖాన నిర్మాణానికి ఆర్థికంగా సాయం చేయడం సంతోషకరమని అభినందించారు. ప్రజల అవసరాల కోసం తపాల కార్యాలయం అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఖాజా ఇద్రీస్, జడ్పీటీసీ పి. వెంకట్రాంరెడ్డి, సర్పంచ్ నర్సింహ, ఎంపీటీసీ అరుణ, దవాఖాన నిర్మాణ ఆర్థిక దాత కృష్ణ, వార్డు సభ్యులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గంట్లవెల్లి గ్రామంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

ఫరూఖ్‌నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్పీటీసీ పి. వెంకట్రాంరెడ్డి, సర్పంచ్ యాదమ్మ, ఎంపీటీసీ భార్గవ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ పనితీరు ప్రపంచ దేశాలకే ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనునాయక్, బాల్‌రాజ్‌గౌడ్, సిద్ధార్థ, రాజూనాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు

ఆమనగల్లు/కడ్తాల్, జనవరి 31: ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించి బుధవారం తొలిసారిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి విచ్చేసిన మల్లు రవికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కడ్తాల్, ఆనమగల్లులో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆయా మండలాల్లో అంబేద్కర్, రాజీవ్‌గాంధీ, రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనకు ఎమ్మెల్యేతో పాటు జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఎంపీపీ నేనావత్ అనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మండల అధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి బిక్యనాయక్ పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

రసీదును అందజేస్తున్న కమిషనర్ శ్రీకాంత్

తుర్కయాంజాల్, జనవరి 31 : ప్రజలు సకాలంలో పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఆయన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి పన్ను వసూలు, ట్రేడ్ లైసెన్స్ వసూల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సకాలంలో పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

15 నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కరపత్రాలను విడుదల చేస్తున్న ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్

ఆమనగల్లు, జనవరి 31: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో వేణుగోపాల స్వామి జాతర పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే జిల్లా స్థాయి తవాలీబాల్ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ –శ్రీశైలం రహదారిపై ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు ఎగిరిశెట్టి సత్యం మాట్లాడుతూ ఈ నెల 15,16,17వ తేదీల్లో శెట్టిపల్లి గ్రామంలో జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల బాలురు, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నేనావత్ అనిత తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

కడ్తాల్, జనవరి 31: బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు, గిరిజన తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాయని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో జడ్పీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన డ్వాక్రా మహిళా సంఘం భవన నిర్మాణ పనులు, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ తులసీరాంనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ ఎంపీటీసీ సక్రి, నాయకులు పాండునాయక్, పత్యానాయక్, హర్యానాయక్, మహిళా సంఘం అధ్యక్షురాలు స్వాతి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

మండల కేంద్రానికి చెందిన మంగళ్‌పల్లి జంగమ్మ, వరికుప్పల రాములమ్మ మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబాలను స్థానిక నాయకులతో కలిసి కడ్తాల్ జడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ ఆనంద్ పది వేల చొప్పున రూ.20వేలు అందజేశారు. అదే విధంగా పెద్దవేములోనిబావి తండాలో రాత్లావత్ చంద్యా, రాత్లావత్ సునీత చనిపోగా, బాధిత కుటుంబ సభ్యులను జడ్పీటీసీ, సర్పంచ్ భూనాథ్‌నాయక్ పరామర్శించి పది వేల చొప్పున రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రామచంద్రయ్య, మల్లయ్య, శ్రీనునాయక్, మహేశ్, గణేశ్, దాసు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి, సర్పంచ్ రమ్య

- జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

షాబాద్, జనవరి 31: గత బీఆర్ఎస్ పాలనలోనే మారుమూల గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, ఎంపీపీ పశాంతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిన్నసోలీపేట్, పెద్దసోలీపేట్ గ్రామాల్లో హెచ్ఎండీఏ, ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, మన ఊరి–మనబడిలో చేపట్టిన పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో మండలానికి రూ.5కోట్ల హెచ్ఎండీఏ నిధులు తీసుకువచ్చి గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూర్ నర్సింగ్‌రావు, సర్పంచ్ బోరాంచ రమ్య, ఎంపీటీసీ మామిడి లత, మాజీ ఎంపీటీసీలు కావలి గోపాల్, గజ్జె శంకర్, బీఆర్ఎస్ నాయకులు రాంచంద్రారెడ్డి, మహిపాల్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హైమ్మద్, విద్యాకమిటీ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండారి దేవేందర్‌యాదవ్, వార్డు సభ్యులు గజ్జె కుమార్, చిట్టి, చంద్రమ్మ, మురళీమోహన్‌రెడ్డి, మల్లమ్మ, ఫేరోజ్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

తుర్కయాంజాల్, జనవరి 31 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడ నుంచి సంఘీ నగర్‌కు వెళ్లే రహదారిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ రంగారెడ్డి జిల్లా ఈఈకి తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీలత వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి కొహెడ నుంచి సంఘీ నగర్ వెళ్లే రోడ్డు మార్గంలో ఎక్కువగా మూలమలుపులు ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారీన పడుతున్నారని, వాటి నివారణకు కృషి చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలపై విమర్శలు తగదు

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్, జనవరి 31: కాంగ్రెస్ అంటేనే దాడులు, దౌర్జన్యాలు అనే విషయం ప్రజలకు తెలుసని బీఆర్ఎస్ చౌదరిగూడ మండల నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాలనపై దృష్టిసారించకుండా రాజకీయ విమర్శలు చేస్తూ, అర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు గతంలో చేసిన అభివృద్ధిని కండ్లు తెరిచి చూడాల న్నారు. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అర్థం లే ని వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. సమావేశంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హఫీజ్, నాయకులు రాములు, ఎంపీటీసీ మానయ్య, నాయకులు యాదయ్య, నర్సింగరావు, శివరాజు, రాంచంద్రయ్య, స్వామి, నర్సింహులు, చెన్నయ్య, మల్లేశ్, నరేశ్, ఆంజనేయులు, సోమలింగం, చంద్రయ్య పాల్గొన్నారు.

బావిలో పడ్డ మహిళకు గాయాలు

మొయినాబాద్, జనవరి 31 : బావిలో పడిన ఓ మహిళకు గాయాలైన ఘటన మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కుమ్మరి యాదమ్మ(45) మంగళవారం రాత్రి బాత్రూమునకు వెళ్లేందుకు ఇంట్లో నుంచి బయటకు వచ్చింది. తన ఇంటి ముందు ఉన్న పాడుబడ్డ బావిలో పడింది. యాదమ్మ తిరిగి ఇంట్లోకి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వచ్చి చూడగా, బావిలో నుంచి అరుపులు వినిపించాయి. కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా యాదమ్మ బావిలో ఉండడంతో చుట్టు పక్కల వారి సహకారంతో యాదమ్మను బయటకు తీశారు. ఆమె నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పాడుపడిన బావిని పూడ్చాలని ఎన్నిసార్లు చెప్పినా పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు బావిని పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మండల అభివృద్ధికి నిరంతరం కృషి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సుకన్య తదితరులు

యాచారం, జనవరి 31 : మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీపీ కొప్పు సుకన్య తెలిపారు. కుర్మిద్ద గ్రామంలో సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. రూ.10లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనం, రూ.5లక్షలతో సీసీ రోడ్డు, రూ.5లక్షలతో భూగర్భ డ్రైనేజీ, రూ.5లక్షలతో పల్లె ప్రకృతివనం, రూ.12.60లతో కంపోస్టుయార్డు ప్రారంభం, రూ.70లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొప్పు సుకన్య మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మండల అభివృద్ధికి కృషి చేస్తాన్నారు. కుర్మిద్ద గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ఇకపై ప్రత్యేక పాలన అమలులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బందె రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు రూ.60వేల విరాళం

చేవెళ్ల రూరల్, జనవరి 31 : గ్రామాభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయమని దేవునిఎర్రవల్లి సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామ పంచాయతీలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు బుధవారం దాత, కురుమ సంఘం గ్రామ అధ్యక్షుడు కరికె సత్యనారాయణ రూ.60వేల నగదును సర్పంచ్ సామ మాణిక్యరెడ్డికి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లత నర్సింహులుగౌడ్, వార్డు సభ్యుడు హరీశ్, గ్రామస్తులు ఎదిరె శ్రీశైలం, సీహెచ్.శంకరయ్య, నర్సింహులు, వీరేశ్, ఈశ్వరయ్య, సత్తయ్యగౌడ్, మల్లేశ్ పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

శంకర్‌పల్లి, జనవరి 31 : మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో రూ.8లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చాలా వరకు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాధా బాలకృష్ణ, నాయకులు మోహన్‌గౌడ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

షాబాద్, జనవరి 31: వైద్యసిబ్బంది సమయపాలన పాటించి, పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను పరిశీలించారు. రోగుల వివరాలను సిబ్బందిని ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహిళల సాధారణ కాన్పులు ఇక్కడే జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట డాక్టర్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ కుర్మ శంకర్, సిబ్బంది తదితరులున్నారు.

మోత్కుపల్లి ప్రగతి భేష్

మొయినాబాద్, జవనరి 31 : మోత్కుపల్లి గ్రామంలో జరిగిన ప్రగతి భేష్ అని విద్యాజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ బృందం ప్రశంసలు కురిపించింది. మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లోని విద్యాజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్లు అరుణాకుమారి, వెంకటేశ్వర్లు బృందం మోత్కుపల్లి గ్రామాన్ని సందర్శించి పంచాయతీ కోసం సర్పంచ్ కె రత్నంకు కంప్యూటర్, ప్రింటర్ అందించారు. గ్రామాన్ని అంకిత భావంతో ప్రగతి సాధించి చూపించారని వారు కితాబిచ్చారు.

పాఠశాలకు విరాళం

చేవెళ్ల రూరల్, జనవరి 31 : చేవెళ్ల మండల పరిధిలోని న్యాలట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మరమ్మతులకు దాతలు విరాళం అందజేశారు. మండల పరిధిలోని ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్, కేసారం నరేందర్, వారి స్నేహితులు శ్రీకాంత్ రెడ్డి, అభినందన్ రెడ్డి పాఠశాలలో మరమ్మతులు టాయిలెట్స్‌లో టైల్స్, ప్లంబింగ్ పనుల కోసం రూ.45 వేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా దాతలను బుధవారం సర్పంచ్ లక్ష్మీసత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు రజిని ఘనంగా సన్మానించారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

మంచాల, జనవరి 31 : చిత్తాపూర్ గ్రామంలో శంకరయ్య కంటి దవాఖాన వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ బొడ్డు నాగ రాజుగౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కంటి సమస్యతో బాధపడుతున్న వారికి వంద మందికి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులతో పాటు కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో ఉమామహేశ్వర్‌రావు, వైద్యులు శ్రీకళ, విశ్వమోహన్, బాల్‌రాజ్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘనంగా వీడ్కోలు

మంచాల, జనవరి 31: మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం 23గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి వారిని మంచాల ఎంపీపీ జాటోతు నర్మద ఘనంగా సన్మానించారు. అదే విధంగా పంచాయతీరాజ్ ఏఈగా పనిచేసి డీఈగా ప్రమోషన్‌పై వెళ్లిన అబ్బాస్‌ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నిత్య, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, ఈవోఆర్డీ తేజ్‌సింగ్, సూపరింటెండెంట్ జంగయ్యగౌడ్‌తో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అధిక నిధులు కేటాయిస్తాం

పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 31 : గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోయేందుకు ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకువచ్చేందుకు కృషిచేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో రూ.55లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను ఒకొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి ఇంటికీ 200యూనిట్లు విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌తో పాటు మరిన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని సర్పంచ్ అశోక్‌రెడ్డి

మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంలో సర్పంచ్ అశోక్‌రెడ్డి ప్రొటోకాల్ పాటించకుండా తమను అవమాన పర్చాడని ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో తమ ఫొటో లేకుండా ఏర్పాటు చేయటంతో పాటు పంచాయతీ ప్రారంభోత్సవం సందర్భంగా తమను కొబ్బరికాయ కూడా కొట్టనివ్వకుండా అడ్డుకోవటం సరైన పద్ధతి కాదన్నారు. అలాగే, తమను వేదికపైకి పిలువకపోవడం బాధాకరమన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, జవనరి 31ః గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం, లింగారావుపల్లి, జంగారెడ్డిపల్లి, దేవునిపడకల్, రాంపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. అంతకుముందు రామకృష్ణాపురం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యేతోపాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, ఎల్లమ్మ, వరలక్ష్మి, శ్రీశైలం, ఎంపీటీసీలు అంబాజీ, రమేశ్ పాల్గొన్నారు.

కోర్టు కేసు భూమిలో కట్టడాలు చేపట్టొద్దు

ఆదిబట్ల, జనవరి 31: కోర్టుకేసులో ఉన్న భూమిలో కట్టడాలు చేపట్టొద్దని ఇబ్రహీంపట్నం తహసీల్దార్ అన్వర్ అన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి రెవెన్యూ పరిధిలోని ఓ వివాదాస్పద భూమిలో అక్రమంగా కట్టడాలు నిర్మించి, మట్టి తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారంతో మైనింగ్ ఏడీ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. వివరాల్లోకి వెళితే మంగల్‌పల్లి రెవెన్యూ పరిధిలోని పాత సర్వే నంబర్ 21 ప్రస్తుత సర్వేనంబర్ 239,243,244,245 లలోని 17 ఎకరాల 28 గుంటల భూమి శేరిగూడ గ్రామానికి చెందిన కొంత మంది రైతులపై ఉన్నది. అదే భూమిపై ఎంపీ పటేల్‌గూడ గ్రామానికి చెందిన గడుసు మల్లయ్య టెనెంట్ హక్కులు కలిగి ఉన్నాడు. దీంతో 1974 సంవత్సరంలో అతడికి రెవెన్యూ అధికారులు పాత సర్వే నంబర్ 21 లోని 17ఎకరాల 28 గుంటల భూమికి 38ఈ సర్టిఫికెట్ మంజూరు చేశారు. దీంతో అప్పటి నుంచి ఆ భూమి పైకి ఇరువర్గాలు వచ్చి సాగు చేయకుండా, రాకుండా కోర్టులో కేసులు దాఖలు చేశారు. ఇప్పటికీ ఆ కేసు ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌లో కొనసాగుతుంది. ఇప్పటికే ఆ భూమిలో అక్రమంగా కట్టడాలు నిర్మాణం చేపట్టారు. దీంతో టెనెంట్ దారులు కోర్టులో కేసు నడుస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని మంగళవారం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే తహసీల్దార్ అన్వర్‌తో పాటు మైనింగ్ ఏడీ సత్యనారాయణ, ఆర్ఐ కృష్ణతో కలిసి పరిశీలించారు. కోర్టుకేసులో ఉన్న భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని హెచ్చరించారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడీ సత్యనారాయణ తెలిపారు.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుకుందాం

షాద్‌నగర్‌టౌన్, జనవరి 31: షాద్‌నగర్ పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుకుందామని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో వార్డులకు సంబంధించిన చె